

# మినీకథావీధి

## కిటుకు



రామారావ్‌కి మెయిన్ బజారులో పెద్ద బట్టల దుకాణం వుంది.

బిజినెస్‌లో లక్షలు సంపాదించాడు అయితే. తన దుకాణంలోకి వచ్చిన కష్టమర్లు కొందరు లాఘవంగా బట్టల్ని దొంగతనం చేస్తున్నారని తన మిత్రుల దగ్గర తరుచుగా వాపోతుండేవాడు రామారావ్.

అయితే ఈ మధ్య అలాగ వాపోవడం పూర్తిగా మానుకున్నాడు. రామారావ్‌లో వచ్చిన మార్పును గ్రహించిన 'మంచు' మిత్రుడు- మందుకొస్తున్న సంగర్భంలో.

"రేయ్! ఈమధ్య మి షాప్‌లో కష్టమర్స్ ఎవరూ బట్టలెత్తుకుపోవడం లేదేమిటి?" అని అడిగాడు.

"ఊహూ...." అన్నాడు.

"ఒక్క-సారిగా, అంతా బుద్ధిమంతులయి పోయారంటావ్?"

"అదేంకాదు. షాపులో యిదివరకటి సేల్స్ గర్ల్స్‌ను తీసేసి. కొత్త సేల్స్ గర్ల్స్‌ను మెల్లకన్నువున్న వాళ్ళను చూసి నియమించాను."

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు మిత్రుడు

"మెల్లకన్ను వాళ్ళుండటంవలన- షాపుకొచ్చిన వాళ్ళెవరూ దొంగతనం. చెయ్యడానికి సాహసించలేకపోతున్నారు ఎందుచేతనంటే, మెల్లకన్ను సేల్స్‌గరల్స్ ఎటువైపు చూస్తున్నారో, తెల్సుకోలేక దొంగలు అయోమయంలో పడి చల్లగా జారుకొంటున్నారు"- వివరించాడు రామారావ్.

—కణింకోట ప్రభాకరదేవ్

## హామీ



**రాజకీయ శిబిరం ముగిసింది.**

రాజకీయాలను గురించి చెప్పడానికి ఒక అనుభవజ్ఞుడైన- నాయకుడు - చాలా దూరం నుంచి వచ్చి. శ్రమపడి అనేక విషయాలను బోధించాడు.

చివరి రోజున శిబిరం ముగిసిన రోజున క్యాంపుకు హాజరైన ఏభై మందిలోనుంచి నలుగుర్ని ఎన్నిక చేసి ఆ నాయకుడు యిలా ప్రశ్నించాడు.

"నీ దగ్గర ఒక రొట్టెవున్నదనుకో! బిచ్చగాడు వచ్చి యాచిస్తేను ఏం చేస్తావు?"

"నేనా? నేను ఆ రొట్టె కాస్తా ఆ బిచ్చగాడి చేతిలో పెట్టేస్తాను!"

"ఓహో అలాగా!" అన్నాడు నాయకుడు!

"మరి నీ సంగతేమిటి?" అని రెండో అతన్ని ప్రశ్నించాడు.

"నేనండి? నేను సగం రొట్టె ఇచ్చేస్తాను!" అని సమాధానం చెప్పాడు.

"ఓహో! అలాగా!" అని మూడో అతన్ని పిలిచాడు.

"నేనండి? నేనసలు అతనికి రొట్టె ఇవ్వను" అని చెప్పాక నాయకుడు నాలుగో అతన్ని పిలిచి. "మరి నీ అభిప్రాయమేమిటి?" అని ప్రశ్నించాడు.

చివరకు మిగిలిన ఆ నాలుగో అతను అత్యంత వినయ విధేయతలు వుట్టిపడేలా లేచి నిలబడి నవ్వుతూ యిలా అన్నాడు.

"నేను అతనికి రొట్టె సంపాయించి యివ్వగలనని హామీ ఇస్తాను"

ఆ నాయకుడు ఆ నాలుగోవ్యక్తి చెప్పిన సమాధానానికి సంతోషించి అతన్ని ఆప్యాయంగా కౌగలించుకున్నాడు.

—సునంద

## బొమ్మ

ఆ రోజు అతి ప్రయత్నంమీద సెలవు లభించింది రాముకు. క్రిక్కిరిసిన బస్సులో అవస్థ కోర్చుకుంటూ స్వగ్రామానికి బయలుదేరాడు. రాముకు కుమారి, సుధలు చెల్లెళ్ళు. వారిలో సుధ అందచందాలను చూసి అందరూ సినిమా తారలా వుంటుందని మెచ్చుకొనేవారు. యిపుడు సుధ కూడా పెద్దపిల్ల అయింది. కుమారికి పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సుధ ఉజ్వలమైన భవితవ్యం గూర్చి వూహించుకుంటూ స్వగ్రామం చేరాడు రాము.

రామును ఆప్యాయంగా, ఆదరంగా పలకరించింది కుమారి. రాము కళ్ళు మాత్రం తన అందాల చెల్లెలు సుధ కోసం